
తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఖమ్మం
సోమవారం 27-5-2024
పేజీలు :8



# నేడే ఎమ్మెల్సీ పోలింగ్

ఉమ్మడి జిల్లాలో పట్టభద్రుల ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి
ఉదయం 8 గంటలకే పోలింగ్ ప్రక్రియ ప్రారంభం
1,23,985 మంది ఓటర్లు.. 173 పోలింగ్ కేంద్రాలు..
సీసీ కెమెరాలు, పటిష్ట భద్రత నడుమ పోలింగ్‌కు ఏర్పాట్లు

4 లో

# అది ప్రశ్నించే గొంతు కాదు..

- తీన్మార్ మల్లన్నది బెదిరించే గొంతు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదు
- పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్



ఇల్లెందు/మంచుపల్లి/మణుగూరు : ఎమ్మెల్సీ ఎన్ని కల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్ల న్నది ప్రశ్నించే గొంతు కాదని, అది బెదిరించే గొంతుక అని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ ఆరోపించారు. ఇక బీఆర్ఎస్‌కు ఓటేసినా ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం ద ఆయన ఇల్లెందు, కొత్తగూడెం, మణుగూరులో

మిగతా 4లో

# భద్రాద్రికి పోటెత్తిన భక్తులు



భద్రాచలం, మే 26: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానానికి భక్తులు ఆదివారం పోటెత్తారు. వారాంతపు సెలవు దినాలు కావడంతోపాటు టెన్త్, ఇంటర్ పరీక్షల ఫలితాలు రావడంతో విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో భద్రాద్రికి

మిగతా 4లో

సోలార్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదించిన వడ్డిచర్ల 33/11కెవి సబ్‌స్టేషన్
త్వరలో సబ్‌స్టేషన్లలో సోలార్ యూనిట్లు
పీఎం కుసుమ్ యోజన ద్వారా ఏర్పాటు
జిల్లాలో 11 చోట్ల స్థలాలను గుర్తించిన అధికారులు
ప్రతిపాదనలు సిద్ధం చేసిన విద్యుత్ శాఖ

4 లో



# సౌరవిద్యుత్‌కు శ్రీకారం

# ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి:రాజేందర్ గౌడ్.

❒ నేడే ఎమ్మెల్సీ ఎన్నికలు.. సర్వ సిద్ధం చేసిన రిటర్నింగ్ అధికారి ❒ నియోజకవర్గంలో 17345 ఓటర్లు...
❒ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు...

**సత్తుపల్లి మే 26(ప్రజా జ్యోతి) ఆర్. సి:** నేడే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలకు సర్వ సిద్ధం చేసిన ఎన్నికల అధికారి రాజేందర్ గౌడ్. సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరగనుండగా ఏర్పాట్లను పూర్తి చేశారు నియోజకవర్గంలోని సత్తుపల్లి కల్లూరు పెనుబల్లి తల్లాడ వెంసూర్ ఏన్కూరు మండలాల్లో 22 పోలింగ్ బూత్ లలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గం మొత్తం 17345 పట్టభద్రులు ఉండగా దీనిలో పురుషులు 10,888 కాగా 6457 మహిళలు ఓటు హక్కును వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో వెబ్ కాస్టింగ్ ద్వారా రిమోట్ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేశారు. ముగ్గురు తాసిల్దార్ ల పర్యవేక్షణలో సెక్టోరియల్ ఆఫీసర్లుగా ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ బూత్‌లో పిఒ ఓపిఒ తో కలిపి ఐదుగురు సిబ్బందిని ఏర్పాటు చేశారు. పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నామని రిటర్నింగ్ అధికారి తెలిపారు. సత్తుపల్లి లో జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా




బాలికల పాఠశాల, వేంసూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెనుబల్లిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తల్లాడలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కల్లూరు లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏన్కూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పోలింగ్ బూత్ లను ఏర్పాటు చేసి ఎన్నికల సజావుగా జరిపేందుకు పూర్తి ఏర్పాటు సిద్ధం చేశామన్నారు.

# పట్టబద్రులు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**కల్లూర ఆర్డిఓ ఎల్ రాజేందర్ గౌడ్**



**కల్లూరు మే 26(ప్రజా జ్యోతి):** సోమవారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కల్లూరు ఆర్డిఓ రాజేందర్ గౌడ్ కోరారు.కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆయన సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజా జ్యోతితో మాట్లాడుతూ కల్లూరు డివిజన్ పరిధిలో గల ఆరు మండలాల పరిధిలో 17,345 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని అన్నారు. డివిజన్ పరిధిలో మొత్తం 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కల్లూరు మండలంలో 3720 మంది పట్టభద్రులు ఉన్నారని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని కల్లూరు మండల పట్టభద్రులకు తెలియజేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. 100% పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని విధాలుగా వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు ఓటర్ ఐడి ,లేదా ఆధార్ కార్డు ,బ్యాంకు పాస్ బుక్ వంటి ధ్రువీకరణ పత్రాన్ని వెంట తీసుకొని రావాలని తెలియజేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలన

**ఏర్పాట్లు పూర్తి. ఇన్చార్జి తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి.**



**ముదిగొండ మే 26(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ కేంద్రాన్ని ఇన్చార్జి తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి,ఎంపిడిఓ శ్రీధరస్వామి ఆదివారం సందర్శించి పరిశీలించారు.ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆయన చెప్పారు.పోలింగ్ను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి ఆయన సూచించారు, మండలంలో 2,205 మంది ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నారని, వారందరూ ముదిగొండ హైస్కూల్లో కు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇంచార్జ్ తాసిల్దార్ టి కరుణాకర్ రెడ్డి కోరారు. వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం జరగనున్న విషయము విధితమే.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**కల్లూరు మే 26 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని బత్తులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలుసుకొని అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఎంతో ఆనందం గా గడిపారు.అప్పటి గురువులను పిలుచుకొని వారిని శాలువాలతో సత్కరించి మె మొంటోలు అందించారు.వారి సూచనలు సలహాలు తీసుకొని వారి దీవెనలు అందుకున్నారు .ఈ కార్యక్రమంలో గురువులు కావేటి కృష్ణయ్య, సాంబ శివరావు, మధు,గౌష్ పాషా,కార్యక్రమం విజయవంతం చేసిన పూర్వ విద్యార్థులు వేల్పుల తేజస్వి,శీలం అరుణ, మంచాల శివకృష్ణ, వేల్పుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు కొని మోసపోకండి

## ఏ ఈ ఓ సాయి వాసంతి

❒ నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన....




**సత్తుపల్లి మే 26 (ప్రజా జ్యోతి) ఆర్. సి:** రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి తీరా పంట చేతికి రాకపోతే ఎంత బాధ ఉంటుందో... రైతు ముందుగానే జాగ్రత్తతో వ్యవసాయం చేస్తే ఎక్కువ లాభాలు వస్తాయని ఏఈఓ సాయి వాసంతి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సదాశివుని పేట లో ఆమె రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. గ్రామంలో నకిలీ విత్తనాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనేటప్పుడు లూజుగా ఉన్న సంచుల్లో విత్తనాలు కొనవద్దని, విత్తనాలు కొన్న తర్వాత రసీదు తీసుకోవాలని, విత్తన కాళీ ప్యాకెట్లను బిల్లులను పంట పూర్తయినంతవరకు జాగ్రత్తగా ఉంచుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆదికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, గడువు ముగిసిన విత్తనాలను కొనుగోలు చేయవద్దని దీని ద్వారా పంట నష్టం జరిగితే కంప్లైంట్ ఇవ్వడానికి అవకాశం ఉంటుం దన్నారు. కచ్చితంగా వ్యవసాయ శాఖ అధికారుల సలహాతో మంచి పంటలు వేసి అధిక లాభాలు అర్జించ వచ్చున్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రైతులు వినుకొండ కృష్ణ ఆళ్ల నాగయ్య జక్కం వెంకన్న వినుకొండ మారేషు ఆళ్ల ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బానోత్ మదన్ లాల్.



**కారేపల్లి, మే26,ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో ఇటీవల అనారోగ్యాలతో మరణించిన పలు కుటుంబ సభ్యులను ఆదివారం వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాణోత్ మాదనలాల్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆదర్ల పేరయ్య దశ దినకరములో హాజరై నివాళులర్పించారు. హమాలి సంఘ నాయకుడు పెద్దమ్మ బాబు ఇటీవల మరణించడంతో వారి కుటుంబసభ్యులను కలిసి పరామర్శించారు. భీమల వారి సత్యం భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు, వారి చిత్రం పటానికి నమస్కరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోత్ జగన్, హనమకొండ రమేష్, జడల వెంక టేశ్వర్లు, ఎస్.కె గౌసిద్దీన్, డొంకెన రవీందర్, వడ్డే వెంకన్న, అడప పుల్లారావు, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనే మా కళాశాల లక్ష్యం.

- ఉత్తమ శిక్షణతో అత్యుత్తమ ఫలితాలు.
- ప్రారంభమైన అడ్మిషన్ ప్రక్రియ.
- ప్రిన్సిపల్ మీటకోటి సింహాచలం.



**కారేపల్లి,మే26, ప్రజా జ్యోతి:** అత్యుత్తమ ఫలితాలు సాధించడమే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేకత అని కళాశాల ప్రిన్సిపల్ మీటకోటి సింహాచలం అన్నారు. కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ సింహాచలం మాట్లాడుతూ.. 2024-2025 సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మీషన్లు ప్రారంభ మైనవని అన్నారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది వారి కలలను నిజం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. గ్రామీణ విద్యార్థులు కార్పోరేట్ కళాశాలల్లో చేరి, అక్కడ స్థాయిని అందుకోలేక చదువును మధ్యలోనే మానివేస్తున్నారని, కార్పోరేట్ మోజులో పడి తల్లిదండ్రులు అప్పులపాలు అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థుల మేధస్సుకు తగిన రీతిలో తమ కళాశాలలో విద్యాబోధన ఉంటుందని, తల్లిదండ్రులపై భారం పడకుండా ఉత్తమ ఫలితాలు సాధించే దిశలో తమ విద్యాబోధన ఉంటుందని తెలిపారు. తమ కళాశాలలో ఎంపీసీ, బైపిసి, హెచ్ఈసి, ఒకేషనల్, ఎంపిహెచ్ డబ్ల్యు, ఏఅండ్టి తదితర కోర్సులు అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు.తమ కళా శాలలో చదివిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణతో నీట్,ఎంసెట్ లో మంచి ర్యాంకులు సాధించారన్నారు. ఉపాధ్యాయులు సొంతంగా తయారుచేసిన స్టడీ మెటీరియల్ అందించి, నిరంతర పర్యవేక్షణతో ఉత్తమ ఫలితాలు సాధించడం మా కళాశాల ప్రత్యేకత అని పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**కల్లూరు మే 26 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని బత్తులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరూ కలుసుకొని అప్పటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ ఎంతో ఆనందం గా గడిపారు.అప్పటి గురువులను పిలుచుకొని వారిని శాలువాలతో సత్కరించి మెమొంటోలు అందించారు.వారి సూచనలు సలహాలు తీసుకొని వారి దీవెనలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో గురువులు కావేటి కృష్ణయ్య, సాంబశివరావు,మధు,గౌష్ పాషా, కార్యక్రమం విజయవంతం చేసిన పూర్వ విద్యార్థులు వేల్పుల తేజస్వి,శీలం అరుణ, మంచాల శివకృష్ణ, వేల్పుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం.





**తిరుమలాయపాలెం, మే 26, ప్రజా జ్యోతి :** ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ఏర్పాట్లను అధికారులు పూర్తిచేశారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 388 , 389 రెండు పోలింగ్ బూత్ ల లో 2468 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు వీరిలో పురుషులు 1578 స్త్రీలు 888 మంది ఇతరులు ఒకరు ఉన్నారు. పోలింగ్ కేంద్రానికి అన్ని రకాల పోలింగ్ సామాగ్రి తొ పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో కి వచ్చిన ప్రభుత్వ ఎన్నికల సిబ్బందికి అన్ని రకాల వసతులతో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఓటర్లు క్యూ పద్ధతి లో వెళ్లేందుకు, మంచినీరు, విద్యుత్తు సౌకర్యం, ఫర్నీచర్, టాయిలెట్లు క్షేత్రస్థాయిలో వసతులు, పోలింగ్ కేంద్రాలలో వెబ్కాస్టింగ్ కోసం సరైన విద్యుత్తు సౌకర్యం, వసతులు ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కు ఎలాంటి అవాంతరాలు జరగకుండా ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం ఎస్సై గిరిధర్ రెడ్డి, తాసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో శేషాద్రి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీరయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి బానోత్ సునీత, రిటర్నింగ్ అధికారి, ఎఈ ఆర్ ఓ లు ఆయా శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు. సోమవారం ఉదయం 6 గంటలకు పోలింగ్ ఏజెంట్లను నియమించుకుని మాక్ పోలింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభిస్తారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన తర్వాత అన్ని బ్యాలెట్ బాక్సులు నల్లగొండలోని దుప్పలపల్లి వేర్ హౌసింగ్ గౌడన్స్‌కు చేరుకోనున్నాయి. జూన్ 5న ఓట్లను లెక్కిస్తారు.

# గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలపై శేషగిరిరావు గౌడ్ పోరాటం

## ఆధార్ పార్టీ పార్లమెంట్ శ్యామ్ లాల్ నాయక్..



**తల్లాడ, మే 26 (ప్రజా జ్యోతి న్యూస్):** ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఆధార్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈడా శేషగిరిరావు గౌడ్ కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ అధ్యక్షులు శ్యామ్ లాల్ నాయక్ పిలుప ునిచ్చారు. అదివారం ఖమ్మం జిల్లాలో ఆయన పట్టభ ద్రులను కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావేత్త అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఉన్న శేషగిరిరావు గౌడ్ కి ఓట్లు వేసి గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలపై గళం విప్పుతారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలేమిటో ఆయనకు క్షుణ్ణంగా అవగాహన ఉందని, దాని ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని తెలిపారు. ఎవరికి పడితే వారికి ఓట్లు వేసి వజ్రాయుధం లాంటి మీ అమూల్యమైన ఓట్లను చెడగొట్టుకోవద్దని, ప్రజాస్వామ్యంలో మంచి చేసే వ్యక్తులను గుర్తించి ఓట్లు వేయాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, అగ్రకులంలో వెనుకబడిన వారికి మంచి ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఆధార్ పార్టీని ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. పట్టభద్రులంటే ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలని, మీ నిర్ణయము ఎంతో అమూల్యమైనదని ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుడు "చిత్తారి" పై నవాబుపేట కార్యదర్శి "శిరీష" జులుం

**హత్నూర ప్రతినిధి మే 26 :** ఆమె ఒక దొరసానిల ప్రవర్తిస్తుంది. ఆమెను ఒక పనివాడు హత్నూర నుండి పేరంటానికి ఎదుర్కొని వచ్చినట్టు ఎదుర్కొని రావాలి. డ్యూటీ సమయం అయిపోక ముందే హత్నూర వరకు సాగనంపాలి ఇది ఆమె దిన చర్య. గ్రామంలోని సమస్యలు గాలికి వదిలేసి రాణిగారు అప్పుడప్పుడు విధులకు వచ్చిపోతుంటారు. గ్రామంలో నీటి సమస్యలు ఉన్నా మేడమ్ గారికి పట్టింపులు ఉండవు. మల్టిపర్పస్ వర్కర్ల మధ్య విభనజ తెచ్చి పారిశుద్ధ్య కార్మికుడైన చిత్తరి పై జులుమ్ చేస్తున్నదని బాధితులు మీడియాకి తెలిపారు. ఇంతకీ ఇది ఎక్కడ జరుగుతుందంటార అదేనండి హత్నూర మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న నవాబుపేట గ్రామపంచాయతి సంగతి. ఇక్కడ గ్రామపంచాయతి పారిశుద్ధ కార్మికుడు చిత్తారి ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలల్లో జామ్ అయిన లెట్రిన్ సింకులో సైతం చేతులు పెట్టి నీటుగా క్లీన్ చేసిన తనపై కార్యదర్శి పగబట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితున్నది అని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ నెల జీతం వచిందిగ ఇక రేపటి నుండి విధులకు రాకు అని హుకుం జారిచేస్తున్నదని ఆయన ఆవేదన చెందారు. ముగ్గురు వర్కర్లు వుండగ ఎవరి పని వారు చేసుకోవాలని తమ పని తాము చేస్తుంటే నీటి సమస్య గురించి గ్రామస్తులు ఆమె పై వత్తిడి చేస్తే ఆ కోపం మా మీద చూపిస్తోందని తెలిపారు. మా కుటుంభం గత 20 ఏండ్ల నుండి మా నాన్న పని చేసేవారని ఆయన ఉద్యోగం ఇప్పుడు తాను చేస్తున్నట్టు వివరించారు. కార్యదర్శి నన్ను ఉద్యోగానికి రాజీనామా చెయ్యమని వత్తిడి చేస్తుందని ఆవేదన చెందారు. ఇష్టం వచ్చి నట్లు భూతులు తిడుతుందని ఆవేదన చెందారు. సీనియారిటీ ఉన్నా తక్కువ వేతనం 9 వేలతోనే పనిచేస్తున్నామని తెలిపారు. అలాంటి తనను ఇంటికి పొమ్మని బెదిరిస్తున్నదని చెప్పారు. నీటి పైన పనిచేసే వాటర్ మ్యాన్ మాత్రం వాటర్ పనులు చెయ్యకుండా మేడమ్ ఏది చెపితే ఆ పనిచేస్తూ ఆయన నీటి సమస్యను గాలికి వదిలేస్తున్నారని అన్నారు. గ్రామంలో నీటి ఎద్దడి చాలానే ఉందని కార్యదర్శి కి గ్రామస్తులు ఎంత చెప్పినా వినకుండా తమ మధ్య భేదాభిప్రాయాలు సృష్టిస్తుందని అన్నారు. ఏ పని అయిన ముగ్గురం కలిసి చెయ్యాలని నిబంధనలు ఉన్న కార్యదర్శి తీరు వల్ల పని భారం, వత్తిడి తమ ఇద్దరి పైనే పడుతుందన్నారు. గ్రామంలో చెత్తకి వెళ్ళినప్పుడు గ్రామస్తులు నీటి సమస్య గురించి తమ పై వత్తిడి చేస్తున్నారని అన్నారు. కార్యదర్శి మాత్రం ఎంపి ఎలెక్షన్ తర్వాత 3 రోజులే కార్యాలయానికి వచ్చిందని అన్నారు. 9 వేలు తీసుకుంటున్న ఒక ఒక సాధారణ జి పి కార్మికుడు కార్యదర్శి ని తన బైక్ పై హత్నూర నుండి నవాబుపేట వరకు రోజుకు రెండు సార్లు కార్యదర్శి కొరకు తిరుగుతే అతనికి పెట్రోలు కొరకు ఎంత ఖర్చు అవుతున్నది.

# సౌరవిద్యుత్‌కు శ్రీకారం

లింగాలఘణపురం, రోజు రోజుకూ విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిపోతోంది. విద్యుత్ ఆధారిత అవసరాలు సైతం అదే స్థాయిలో ఉండడంతో విద్యుత్ ఉత్పాదకతపై ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టిని సారించాయి. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పీఎం కుసుమ్ (ప్రధాన మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహా భియాన్)యోజన పేరుతో నూతన పథకాన్ని ప్రారంభించింది. దీని కింద సోలార్ విద్యుత్ (సౌరవిద్యుత్)యూనిట్ల ఏర్పాటుకు శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం రాష్ట్రప్రభుత్వంతో అనుసంధానమై జిల్లాల్లో ఇప్పటికే కొనసాగుతున్న విద్యుత్ ఉపకేంద్రాల్లో(33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లు) అనుకూలంగా ఉన్న స్థలాలను గుర్తించిన విద్యుత్ శాఖాధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లకు సిద్ధమవుతున్నారు.ఎదక్కన్ పీఠభూమిలోనే ఎత్తైన ప్రాంతమైన జనగా మ జిల్లా సోలార్ యూనిట్ల ఏర్పాటుకు అత్యంత అనుకూలంగా ఉన్నట్లు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇప్ప టికే గుర్తించాయి. వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే సౌరవి ద్యుత్ ఉత్పత్తికి అనుకూలమైన వాతావరణం, అధిక ఉష్ణోగ్రతల నమోదు, ఫ్లైన్ ఏరియా జనగామ జిల్లా లో ఎక్కువగా ఉన్నాయి. అందువల్ల సౌర విద్యుత్ యూనిట్ల ఏర్పాటుపై అధికారులు చిత్తశుద్ధితో చొరవ చూపగలిగితే జిల్లాలో త్వరలో సోలార్ వెలుగులు విరజిమ్మే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

**11 సబ్‌స్టేషన్లలో ఏర్పాటుకు ప్రతిపాదనలు..**

జనగామ జిల్లాలో సోలార్ యూనిట్ల ఏర్పాటుకు అనుకూలమైన 11 సబ్‌స్టేషన్‌లను ఎన్‌పీడీసీఎల్ అధికారులు ఇప్పటికే ఎంపిక చేశారు. ఇందులో మొండ్రాయి సబ్‌స్టేషన్(చెరువుముందు తండా), బచ్చన్నపేట(ఆలింపూర్), చిలుపూర్ (పల్లగుట్ట), ఉప్పుగల్లు, వడ్డిచర్ల, పసరమడ్ల(పెద్దరాంచర్ల), పడమటి కేశ్వాపూర్(గంగాపూర్), సింగరాజుపల్లి (పెద్దమడూర్), నమిలిగొండ, అబ్దుల్‌నాగారం (గండిరామారం), కొడకండ్ల సబ్‌స్టేషన్లను ఎంపిక చేస్తూ కేంద్రప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఎన్‌పీడీసీఎల్ అధికారులు అవసరమైన ప్రతిపాదనలను పంపారు.

**ఒక్కో యూనిట్‌కు రూ. 4.25 కోట్లు..**

పెరుగుతున్న విద్యుత్ అవసరాల దృష్ట్యా ముందుచూపుతో అదనంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే దిశగా అడుగులు వేస్తున్న కేంద్రప్రభుత్వం ఒక్కో సోలార్ యూనిట్ ఏర్పాటు కోసం రూ.4.25 కోట్లు కేటాయిస్తున్నఇ. ఈ లెక్కన జనగామ జిల్లాలోని 11 ప్రతిపాదిత సబ్‌స్టేషన్ల పరిధి యూనిట్లకు మొత్తంగా రూ. 46.75 కోట్లు పీఎం కుసుమ్ పథకం ద్వారా నిధులను మంజూరు చేస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్ల నిర్వహణను ఆయా సబ్‌స్టేషన్ల పరిధి స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళా సంఘాలకు అప్పగించే యోచనలో ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది. క్షేత్రస్థాయిలో అన్ని పరిస్థితులు అనుకూలిస్తే కేంద్రం సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ఆదేశాలు ఇస్తుంది. అయితే సోలార్ యూనిట్ ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుండటం గమనార్హం.

**3.75 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అంచనా..**

జిల్లాలోని 11 సబ్‌స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేస్తున్న సోలార్ యూనిట్ల ద్వారా మొత్తం 3.75 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు అధికారులు అంచనాలను రూపొందించారు. ప్రధానంగా మొండ్రాయి (చెరువుముందు తండా)ప్రతిపాదిత సోలార్ యూనిట్ ద్వారా 1 మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి, అదేవిధంగా బచ్చన్నపేట(ఆలింపూర్) సబ్‌స్టేషన్ ప్రతిపాదిత సోలార్ యూనిట్‌లో 0.50 మెగావాట్ విద్యుత్ ఉత్పత్తిని చేయనుండగా మిగతా 9 ప్రతిపాదిత యూనిట్లలో ఒక్కో యూనిట్ నుంచి 0.25 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదించారు.

# అది ప్రశ్నించే గొంతు కాదు..

నిర్వహించిన సమావేశాల్లో మాట్లాడారు. పట్టభద్రులు, మేధావులు ఓటేస్తే గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఏనాడూ పట్టభద్రుల కోసం పనిచేయలేదని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పట్టభద్రులకు డబ్బులు పంచినట్లు ప్రచారం సాగుతోంద ని, అలా చేస్తే పట్టభద్రులు లొంగిపోతారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి ఆరు నెలలు కావొస్తుండగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఇంకేమీ చేయలేదని విమర్శించారు. అనేక హామీలిచ్చి మాట తప్పిన ముఖ్యమంత్రిని ప్రశ్నించే ధైర్యం తీన్మార్ మల్లన్నకు ఉందా అని ప్రశ్నించారు. హామీల అమలుకోసం మాట్లాడే ధైర్యం బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి మాత్రమే ఉందన్నారు. కాగా, తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని, 1969 నుంచి మూడు తరాల ఉద్యమ చరిత్రలో తొలి తూటా దెబ్బ తగిలింది ఖమ్మం వాసులకే అని గుర్తు చేశారు. విద్యార్థుల బలిదానాలతోనే రాష్ట్రం సిద్ధించిందని, కానీ పదేళ్లుగా ఉద్యోగాలు లేక యువత ఎదురుచూస్తోందని అన్నారు. గతంలో కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ విస్మరించారని, అదే దారిలో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పని చేస్తోందని ఎద్దేవా చేశారు. తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఊహించనన్ని సీట్లు వస్తాయని, ఖమ్మం, మహబూబాబాద్‌లోనూ విజయం తమదేనని ఈటల ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశాల్లో ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల బీజేపీ అభ్యర్థులు తాండ్ర వినోద్‌రావు, అజ్మీరా సీతారాంనాయక్, పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు కే.వీ.రంగాకిరణ్, నాయకులు పాల్గొన్నారు. కాగా, భద్రాచలంలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని మాజీ మంత్రి ఈటల రాజేందర్ శనివారం దర్శించుకుని పూజలు చేశారు.

# నేడే ఎమ్మెల్సీ పోలింగ్

ఖమ్మం, : ఉమ్మడి ఖమ్మం- వరంగల్- నల్గొండ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా సోమవారం పోలింగ్ ప్రక్రియ ప్రారంభంకానుంది. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ నిర్వహించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారుల పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి సామగ్రిని తీసుకున్న ఎన్నికల సిబ్బంది.. ఆదివారం సాయంత్రానికే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ప్రశాంత ఎన్నికల కోసం ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. గత ఎమ్మెల్సీ ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య పెరగడంతో పెరిగిన ఓటర్ల సంఖ్య ఆధారంగా పోలింగ్ కేంద్రాల్లో వసతులను మెరుగు పరిచారు. ఈ ఎన్నికల్లో మొత్తం 52 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా ఇందులో ముగ్గురు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నుంచి ఉన్నారు. మిగతా 49 మంది అభ్యర్థులు వివిధ రిజిస్టర్ పార్టీల అభ్యర్థులతోపాటు ఏ పార్టీలతోనూ సంబంధం లేని స్వతంత్ర అభ్యర్థులు కూడా ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 173 పోలింగ్ కేంద్రాలుండగా.. వాటిల్లో ఖమ్మంలో 118, భద్రాద్రి కొత్తగూడెంలో 55 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

# భద్రాద్రికి పోటెత్తిన భక్తులు

వచ్చారు. రామయ్యను దర్శించుకునేందుకు అందరూ ఒకేరోజు, ఒకేసారి వచ్చి క్యూలైన్లలో బారులు తీరారు. దీంతో ఆలయ పరిసరాలన్నీ భక్తులతో నిండిపోయింది. రద్దీని ముందుగానే ఊహించిన ఆలయ అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేయడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగలేదు. ఆలయ ప్రాంగణంలోనూ, క్యూలైన్లలోనూ 'జై శ్రీరామ్' అనే జయజయధ్వానాలతో ధ్వనించాయి.

**రామయ్యకు స్వర్ణ పుష్పార్చన**

భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో ఆదివారం సందర్భంగా అంతరాలయంలోని మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణం తదితర నిత్య పూజలను భక్తి శ్రద్ధలతో జరిపారు. ఆదివారం సందర్భంగా ఉదయం అంతరాలయంలోని మూలవరులకు ప్రత్యేక అభిషేకం జరిపారు. ఈ అభిషేకంలో పాల్గొన్న భక్తులు స్వామిని దర్శించుకొని మురిసిపోయారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను చిత్రకూట మండపానికి తీసుకొని వచ్చి సంప్రదాయబద్ధంగా నిత్యకల్యాణం జరిపి కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలను, శేషవస్త్రాలను అందజేశారు.

# ఎన్నికల విధులు సమర్థంగా నిర్వహించాలి

ఓటు గోప్యతకు విఘాతం కలగకూడదు: ఖమ్మం కలెక్టర్

మామిళ్లగూడెం, మే 26: ఈసీ మార్గదర్శకాల మేరకు పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. ఉమ్మడి వరంగల్ %-% ఖమ్మం %-% నల్గొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక కోసం ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఏర్పాటుచేసిన ఎన్నికల సామగ్రిని పంపిణీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పూర్తి పోలింగ్ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఆదివారం రాత్రి అక్కడే బస చేయాలని, సోమవారం ఉదయం పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ జరుగుతుందని తెలిపారు. ఉదయం 7:30 గంటల కల్లా పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో జంబో బాక్సుల సీలింగ్ ప్రక్రియ చేపట్టాలన్నారు. జంబో బాక్సు ఖాళీగా ఉన్నట్లు చూపించి, అడ్రస్ ట్యాగ్ చేయాలని, బాక్స్ మూతపెట్టి 2 తాళాలు వేసి, స్టికర్ చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రంలో 800 ఓట్ల కంటే ఎకువ ఓట్లు ఉంటే రెండు ఓటింగ్ కాంపార్టుమెంట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. బాక్సుల సీలింగ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటు సీక్రసీకి విఘాతం కలగకూడదని స్పష్టం చేశారు. బ్యాలెట్‌తో కూడిన ఎన్నికల కాబట్టి మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఓటరునూ ప్రిసింగ్ చేయాలని, తనిఖీ చేసిన తరువాతనే అనుమతించాలని సూచించారు. జిల్లాలో 40 లోకేషన్లలో 118 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రిజర్వ్‌తో కలుపుకుని 129 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామన్నారు. పోలింగ్ తరువాత ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి బ్యాలెట్ బాక్సులు వస్తాయని, అకడి నుంచి కౌంటింగ్ కోసం నల్గొండకు బందోబస్తుతో చేరుకుంటాయని కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, ఇతర జిల్లా అధికారులు రాజేశ్వరి, గణేశ్, రాజేందర్, శ్రీలత, శ్రీరామ్, మదన్‌గోపాల్, అరుణ, రాంబాబు పాల్గొన్నారు.